నేడు వెడ్డింగ్ ఆసియా ఫ్యాషన్ ఆభరణాల ప్రదర్శన



జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 8 : వివాహాలకు ముహూర్తం సమీపిస్తుండడంతో దేశ నలుమూలల నుంచి సమకాలిన ఫ్యాషన్, ఆభరణాల అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించడానికి వెడ్డింగ్ ఆసియా సిద్ధంగా ఉన్నదని వెడ్డింగ్ ఆసియా వ్యవస్థాపకుడు, డైరెక్టర్ మణిందర్ సేథీ పేర్కొన్నారు. శుక్రవారం నుంచి రెండు రోజుల (ఫిబ్రవరి 9,10) పాటు నగరంలోని హోటల్ పార్క్ హయత్‌లో ఎంపికచేసిన డిజైనర్లు, మిరుమిట్లు గొలిపే ఆభరణాలు, సొగసైన ఉపకరణాల ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగరంలో గత 17 సంవత్సరాలుగా వివాహ ప్రదర్శన పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న వెడ్డింగ్ ఆసియా ఇప్పటివరకు 175కు పైగా అద్భుతమైన ప్రదర్శనలతో లక్షలాది కుటుంబాలలో కల్యాణ కాంతులు నింపిందన్నారు. ఈ ప్రదర్శనలో ప్రముఖ జ్యువెల్లర్స్, ప్రతిభావంతులైన డిజైనర్లు పాల్గొంటారని, వధూవరుల కలలను సాకారం చేసే ఈ ప్రదర్శనను కుటుంబ సమేతంగా సందర్శించాలని కోరారు.

నగరంలో నేడు

- సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఉదయం 11 గంటలకు కాంగ్రెస్ ఫర్ సికింద్రాబాద్ ప్రెస్ మీట్.
- రవీంద్రభారతిలో సాయంత్రం 5 గంటలకు డాక్టర్ కెవి రమణాచారి 72వ జన్మదినోత్సవం పురస్కరించుకుని జీవిత సాఫల్య పురస్కార ప్రదానం.
- బంజారాహిల్స్ పార్క్ హయత్ హోటల్‌లో సాయంత్రం 6:30 గంటలకు 'అదానీ సోలార్ అండ్ గ్రీన్ టెక్' టాప్‌కాన్ మాడ్యుల్స్.. పార్ట్‌నర్స్ మీట్.

గమనిక: నగరంలో జరిగే కార్యక్రమాల వివరాలను ntgcitybureau@gmail.comకు పంపగలరు.

సిటీ ఓటర్లు 1,00,55,917

జిల్లాల వారీగా తుది ఓటర్ల జాబితాను విడుదల చేసిన ఎన్నికల అధికారులు	గడిచిన మూడు నెలల్లో పెరిగిన 40వేల ఓటర్లు	అత్యధికంగా శేరిలింగంపల్లిలో 7,91,265	అత్యల్పంగా చార్మినార్‌లో 2,28,498

- 3 జిల్లాల్లో 28 నియోజకవర్గాలు.. 9,752 పోలింగ్ స్టేషన్లు
- పురుషులు 56,66,251 మహిళలు 53,72,019

సిటీబ్యూరో, ఫిబ్రవరి 8 (నమస్తే తెలంగాణ) : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్‌తోపాటు చుట్టుపక్కల ఉన్న జిల్లాలు రంగారెడ్డి, మేడ్చల్ పరిధిలోని నియోజకవర్గాల వారీగా తుది ఓటర్ల జాబితాను అధికారులు వెల్లడించారు. మహానగరం పరిధిలోని 28 నియోజకవర్గాల ఓట్ల జాబితాను పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా నవంబర్ 11న తుది జాబితా వెల్లడించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కొత్త ఓటర్లకు అవకాశంతోపాటు, చనిపోయిన, నకిలీ ఓటర్లు, వేరే ప్రాంతాలకు వెళ్లిన ఓటర్లను గుర్తించి వారిని ఈ జాబితా నుంచి తొలగించారు. అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపుగా 55వేల మంది కొత్త ఓటర్లు నమోదు చేయగా.. గడిచిన మూడు నెలల వ్యవధిలో ఒక్క హైదరాబాద్ జిల్లా పరిధిలో దాదాపు 40వేల మంది కొత్త ఓటర్లు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కును పొందారు. దీంతో జీహెచ్ఎంసీలోని 24 నియోజకవర్గాల్లో ఓటర్ల సంఖ్య 1,00,55,917గా ఉన్నదని వెల్లడించారు.

హైదరాబాద్ జిల్లా నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు

నియోజకవర్గం	పోలింగ్‌స్టేషన్లు	పురుషులు,	మహిళలు	థర్డ్ జెండర్	మొత్తం ఓటర్లు
ముషీరాబాద్	276	156947	149422	12	306381
మలక్‌పేట	300	159250	156369	15	315634
అంబర్‌పేట	236	140458	138206	11	278675
ఖైరతాబాద్	245	153835	142514	34	296383
జూబ్లీహిల్స్	329	202177	185008	21	387206
సనత్‌నగర్	229	130848	121673	09	252530
నాంపల్లి	277	165582	157377	08	322967
కార్వాన్	311	185420	177588	09	363017
గోషామహల్	235	143179	131463	26	274668
చార్మినార్	198	119217	109251	30	228498
చాంద్రాయణగుట్ట	305	172944	174635	35	347614
యాకత్‌పుర	332	179682	176266	31	355979
బహదూర్‌పుర	261	161240	159954	50	321244
సికింద్రాబాద్	220	133649	133608	25	267282
సికింద్రాబాద్-కంటోన్మెంట్	232	126146	125906	8	252060
మొత్తం	3986	2330574	2239240	324	4570138

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ..

నియోజకవర్గం	పోలింగ్‌స్టేషన్లు	పురుషులు,	మహిళలు	థర్డ్ జెండర్	మొత్తం ఓటర్లు
మేడ్చల్	580	336767	321559	55	658381
మల్కాజిగిరి	411	251775	248239	12	488984
కుత్బుల్లాపూర్	582	372817	339994	158	699042
కూకట్‌పల్లి	417	246522	225414	121	463807
ఉప్పల్	407	276731	257100	39	529396
మొత్తం	2397	1484612	1392306	385	2877303

రంగారెడ్డి జిల్లా..

ఎల్బీనగర్	570	312254	288164	134	624733
మహేశ్వరం	511	285024	271017	69	570228
రాజేంద్ర నగర్	535	311025	288715	38	622250
శేరిలింగంపల్లి	622	395527	352086	144	791265
					జీహెచ్ఎంసీలోని 24 నియోజకవర్గాల్లో 1,00,55,917
ఇబ్రహీంపట్నం	319	169791	167307	36	339696
చేవెళ్ల	298	135338	133822	6	270759
కల్వకుర్తి	262	122940	120149	9	246024
షాద్ నగర్	252	119166	119213	13	238397
మొత్తం	3,369	1851065	1740473	449	3703352
మొత్తం	9752	5666251	5372019	1158	11150793

వారికి ఇంటివద్దనే ఓటుహక్కు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

మేడ్చల్, ఫిబ్రవరి8(నమస్తే తెలంగాణ) : 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులు, దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించనున్నట్లు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి తెలిపారు. కలెక్టరేట్‌లో గురువారం జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ఓటర్ తుది జాబితాను విడుదల చేశారు.

ఓల్డేజ్ హోమ్‌కు వెళ్లి.. కేసు విచారణ చేపట్టిన కలెక్టర్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 8 (నమస్తే తెలంగాణ): జిల్లాలోని సీనియర్ సిటిజన్ల సమస్యలపై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక దృష్టి సారించారు. సరోజినీ అనే సీనియర్ సిటిజన్ తన సంరక్షణ అంశంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించారు. ఈ నెల 2న కేసు విచారణలో భాగంగా అనారోగ్య కారణాల వల్ల ఫిర్యాదు దారు విచారణకు హాజరుకాలేక పోయింది. దీంతో మానవతా దృక్పథంతో గురువారం బాధితురాలు నివసిస్తున్న నల్లకుంటలోని రాదే శ్యామ్ ఓల్డేజ్ హోమ్‌కు కలెక్టర్ వెళ్లి కేసు విచారణ అక్కడే చేపట్టి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సిటిజన్, ట్రాన్స్‌జెండర్స్ వ్యక్తుల సాధికారత శాఖ డైరెక్టర్ రాజేందర్, అప్పిలేట్ ట్రిబ్యునల్ పార్థసారథి, ఎఫ్ఆర్‌వో సిద్ధార్థ పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో న్యూ బ్యాలెన్స్ ఫుట్‌వేర్ స్టోర్

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 8 : దేశంలోనే ఫుట్‌వేర్ రంగంలో పేరుగాంచిన న్యూ బ్యాలెన్స్ ఫుట్‌వేర్ స్టోర్ నగరంలో అందుబాటులోకి వచ్చింది. తొలి రిటైల్ స్టోర్‌ను గచ్చిబౌలి శరత్ సిటీ క్యాపిటల్ మాల్‌లో ప్రారంభించారు. క్రీడాకారులకు, ఫ్యాషన్ ప్రియులకు కావాల్సిన పాద రక్షకాలను అందుబాటులో ఉంచినట్లు సంస్థ కంట్రీ మేనేజర్ రాదేశ్వర్ దావర్ తెలిపారు. నగరవాసుల ఆలోచనలకు, అభిరుచికి అనుగుణంగా తొలిసారిగా రిటైల్ కాన్సెప్ట్ స్టోర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. నగరానికి వచ్చే విభిన్న వర్గాల వినియోగదారుల బ్రాండ్‌ల యొక్క వినూత్న ఫ్రెష్ ఫోమ్, ఫ్యూయల్ సెల్ టెక్నాలజీలను ప్రత్యక్షంగా అనుభవించే అవకాశాన్ని పొందుతారని వెల్లడించారు. ఈ సేకరణలో 1080, 550, 327, 9060 వంటి న్యూ బ్యాలెన్స్ ఐకానిక్ ప్రాంచైజీలు కూడా ఇక్కడ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వచ్చే నెలలో పూణేలో మరో రిటైల్ స్టోర్‌ను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

బిట్స్ పిలానీలో మహిళా చైతన్యం

శిక్షణ పొందిన మహిళలకు స్కూటర్లు పంపిణీ చేసిన మోవో వ్యవస్థాపకురాలు జయ భారతి, ఫ్యూర్ ఎలక్ట్రిక్ స్కూటర్స్ వ్యవస్థాపకుడు వినయ్‌కుమార్

జవహర్‌నగర్, ఫిబ్రవరి 8 : మహిళా సాధికారతతోనే సమాజానికి మార్గం సుగమం అవుతుందని, ప్రతి రంగంలో మహిళలు ముందడుగు వేస్తేనే విజయం సాధించవచ్చని మోవో వ్యవస్థాపకురాలు జయ భారతి, ఫ్యూర్ ఎలక్ట్రిక్ స్కూటర్స్ వ్యవస్థాపకుడు వినయ్‌కుమార్ అన్నారు. గురువారం బిట్స్ పిలానీ క్యాంపస్‌లో 'మహిళా చైతన్యం' కార్యక్రమం ద్విచక్ర వాహన శిక్షణ ముగింపు కార్యక్రమంలో శిక్షణ పొందిన 100మందికి లైసెన్స్‌లతో పాటు ఫ్యూర్ ఎలక్ట్రిక్ స్కూటర్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డ్రైవింగ్ నిపుణులు ధరణి, నందిని, బిట్స్ పిలానీ సిబ్బంది పాల్గొన్నారు.

హైటెక్స్‌లో జీఎస్ఐ ఎక్స్ పో 2024

మాదాపూర్, ఫిబ్రవరి 8 : గెలాక్సియా ఆధ్వర్యంలో గురువారం మాదాపూర్‌లోని హైటెక్స్‌లో నిర్వహించిన జీఎస్ఐ ఎక్స్ పో - 2024 కార్యక్రమాన్ని గెలాక్సియా ఇన్‌చార్జి రాఖీ ముఖర్జీ ప్రారంభించారు. ఈ నెల 10 వరకు కొనసాగనున్నట్లు తెలిపారు.

టీ వర్క్స్‌లో వర్క్‌షాప్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 8 (నమస్తే తెలంగాణ) : విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు టీ వర్క్స్‌లో ప్రత్యేకంగా డిజైన్ థింకింగ్‌పై వర్క్‌షాపును నిర్వహించినట్లు టీ వర్క్స్ ప్రతినిధి వీర్ తెలిపారు. ముఖ్యంగా సొంత ఆలోచనలతో కొత్త వస్తువుల నమూనాల తయారీపై ఎక్కువగా దృష్టి సారించాలని సూచించారు.

మహీంద్ర యూనివర్సిటీలో యంగ్ ఇన్వెస్టిగేటర్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 8(నమస్తే తెలంగాణ) : మహీంద్ర యూనివర్సిటీలో జరిగిన యంగ్ ఇన్వెస్టిగేటర్ కార్యక్రమానికి సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నోస్టిక్స్ హాజరైంది. విట్రో ల్యాబ్ మోడల్స్ అంశంపై నిర్వహించిన ఈ సదస్సులో పలు పరిశోధన సంస్థలకు చెందిన శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. సీడీఎఫ్‌డీ నుంచి యతీష్ ఆచార్, టీఐఎఫ్ఆర్ హైదరాబాద్ నుంచి మనీష్ జైశ్వాల్‌తోపాటు పలు యూనివర్సిటీలు, పరిశోధనల సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

అఫిలియేషన్ దరఖాస్తుల స్వీకరణ

సిటీబ్యూరో, ఫిబ్రవరి 8 (నమస్తే తెలంగాణ): విద్యా ప్రమాణాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వడంపై జేఎన్‌టీయూ అధికారులు దృష్టి సారిస్తున్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇప్పటికే ఇంజినీరింగ్ కాలేజీ అఫిలియేషన్ ప్రక్రియను మొదలు పెట్టారు. 6 నుంచి 24 వరకు అఫిలియేషన్ దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా స్వీకరించనున్నారు.

ప్రపంచ స్థాయి ప్రమాణాలతో.. మూసీ సుందరీకరణ

- సమగ్రాభివృద్ధి అగ్రిగేట్ మాస్టర్ ప్లాన్
- రూపకల్పనకు కన్సల్టెన్సీల ఎంపిక
- గండిపేట - గౌరెల్లి 59 కి.మీటర్లు
- టెండర్లు పిలించిన ఎంఆర్‌డీసీఎల్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 8 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ప్రభుత్వం మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టు కోసం సమగ్ర మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించనున్నది. ఈ మాస్టర్‌ప్లాన్‌లో నది మొత్తం విస్తీర్ణం, దాని పరిసర ప్రభావ ప్రాంతాలను పరిగణలోకి తీసుకోనున్నారు. ఉస్మాన్‌సాగర్(గండిపేట) జలాశయం దిగువ భాగం నుంచి మొదలై నగరానికి తూర్పు దిక్కున ఉన్న గౌరెల్లి సమీపంలోని ఔటర్ రింగు రోడ్డు సరిహద్దు వరకు, అదేవిధంగా మరో జలాశయమైన హిమాయత్‌సాగర్ దిగువ ప్రాంతం నుంచి బాపుఘాట్ వద్ద మూసీ, ఈసీ నదుల సంగమం వరకు మొత్తం 59 కి.మీ మేర ఉన్న నదీ పరివాహక ప్రాంతానికి సంబంధించి అగ్రిగేట్ మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించనున్నారు. ఇప్పటికే సిమ్యులేషన్ ఫర్ హైడ్రాలిక్స్ పేరుతో రూపొందించే ప్రాజెక్టుకు కన్సల్టెన్సీలను ఎంపిక చేసేందుకు టెండర్ ప్రకటించగా, మరో టెండర్‌ను మూసీ అగ్రిగేట్ మాస్టర్ ప్లాన్ కోసం కన్సల్టెన్సీల ఎంపికకు టెండర్లు పిలిచింది. మూసీ నది తీరంలో పర్యావరణ వ్యవస్థను పునరుద్ధరించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నది. కొత్తగా రూపొందించే మాస్టర్ ప్లాన్ నది మొత్తం విస్తీర్ణం, దాని పరిసర ప్రభావ ప్రాంతాలను కవర్ చేసేలా ఉంటుందని అధికారులు తెలిపారు. ల్యాండ్ మార్క్, ఆర్కిటెక్చర్, ట్రాన్స్‌పోర్టేషన్ నోడ్‌లు, గ్రోత్ జోన్ స్థానాలను గుర్తించడానికి వీలుగా ఈ మాస్టర్ ప్లాన్ ఉపయోగపడనున్నది.

5 అంశాలకు ప్రాధాన్యత...

మూసీ పరిరక్షణ కోసం రూపొందించే అగ్రిగేట్ మాస్టర్ ప్లాన్‌లో 5 అంశాలకు ప్రాధాన్యిస్తున్నారు. బ్లూ మాస్టర్ ప్లాన్, మార్కెట్ ఫీసిబిలిటీ స్టడీ, ల్యాండ్ యూజ్ మాస్టర్ ప్లాన్, ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మాస్టర్ ప్లాన్, ఫైనాన్షియల్ మాస్టర్ ప్లాన్‌లు ఇందులో ఉంటాయని అధికారులు తెలిపారు. వీటిలో అధిక ప్రాధాన్యతనిస్తున్న బ్లూ మాస్టర్‌ప్లాన్‌లో స్థిరమైన నీటి వనరుల వినియోగానికి సమగ్ర నిర్వహణ వ్యూహాలు, నీటి నాణ్యత నిర్వహణ, పర్యావరణ వ్యవస్థ సంరక్షణ, వరద నియంత్రణ, ఉపశమనం, దీర్ఘకాలిక పర్యవేక్షణ వంటివి ఉంటాయి. అదేవిధంగా రవాణా ఆధారిత అభివృద్ధి అంశం (టీవోడీ)పైనా ప్రత్యేకంగా డిజైన్‌లను కన్సల్టెన్సీలు రూపొందించాల్సి ఉంటుంది. ఇలా ప్రతి అంశానికి అధిక ప్రాధాన్యతను ఇవ్వడం ప్రపంచ స్థాయి ప్రమాణాలతో మూసీ సుందరీకరణ ప్రాజెక్టును చేపట్టేందుకు ప్రభుత్వం కార్యాచరణను రూపొందించనున్నది.

కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుంది

నాన్ టీచింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ షర్బుద్దీన్

మీడియాతో మాట్లాడుతున్న నాన్ టీచింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ షర్బుద్దీన్ తదితరులు

వ్యవసాయ యూనివర్సిటీ, ఫిబ్రవరి 8 : ఉద్యోగులకు అండగా ఉంటామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తమకు అన్యాయం చేస్తున్నదని పీవీ నర్సింహారావు తెలంగాణ రాష్ట్ర పశువైద్య విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ షర్బుద్దీన్ అన్నారు. రాజేంద్రనగర్ వెటర్నరీ విశ్వవిద్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ముందు ఆచరణకు నోచుకోని హామీలు ఇచ్చి ప్రస్తుతం తమను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నాన్ టీచింగ్ ఉద్యోగులకు 8వ తేదీ వరకు సైతం వేతనాలు రాకపోవడంతో తమ కుటుంబాలు పస్తులుండాల్సి వస్తుందని వాపోయారు. వెంటనే వేతనాలు చెల్లించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాన్ టీచింగ్ రాష్ట్ర నాయకులు సుదర్శన్, ఆంజనేయులు, నర్సింహ, అలివేలు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్ ఫసియుద్దీన్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 8 (నమస్తే తెలంగాణ) : మాజీ డిప్యూటీ మేయర్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ గురువారం తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపా మున్షీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాబా ఫసియుద్దీన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు లేఖ రాశారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, మీడియా స్పోక్స్ పర్సన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు.

రవీంద్రభారతిలో రమణాచారి జన్మదిన వేడుకలు

కేవీ రమణాచారి దంపతులను గజమాలతో సత్కరిస్తున్న వక్తలు, అభిమానులు

రవీంద్రభారతి, ఫిబ్రవరి 8 : సాంస్కృతిక కళాబంధు సారిపల్లి కొండల్‌రావు సారథ్యంలో తెలంగాణ అన్ని జిల్లాలకు చెందిన జానపద కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొని సకల కళాపోషక సార్వభౌముడు డాక్టర్ కేవీ.రమణాచారి 72వ జయంతి కార్యక్రమాన్ని రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. సాంస్కృతిక రంగానికి ఎన్నో సేవలందించిన డాక్టర్ కేవీ.రమణాచారికి పలువురు కళాకారులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లంకా లక్ష్మీనారాయణ, ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణులు దైవజ్ఞశర్మ, వోలుటి పార్వతీశం, సారిపల్లి కొండల్‌రావు, సంగీత నాటక అకాడమీ పూర్వ చైర్మన్ బాద్మీ శివకుమార్ సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

13న అసెంబ్లీని ముట్టడిస్తాం

ఖైరతాబాద్, ఫిబ్రవరి 8 : లంబాడీల ఓట్లతో గెలిచి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ జాతినే విస్మరిస్తున్నదని నంగారాభేరి లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు దారావత్ గణేశ్ నాయక్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు లంబాడీలకు చట్ట సభల్లో తగిన ప్రాధాన్యత లేదని, అన్ని పార్టీలు తమను ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయన్నారు. రాష్ట్రంలో త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో లంబాడీలకు కనీసం మూడు ఎంపీ సీట్లు ఇవ్వాలన్నారు. రాష్ట్ర కేబినేట్‌లో సైతం మంత్రి పదవి ఇవ్వాలని, నామినేటెడ్ పోస్టులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లంబాడీ గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి రోజును ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలన్నారు. ఈ నెల 12వ తేదీ సాయంత్రం 6గంటలలోపు సీఎం రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రకటించాలని, లేని పక్షంలో 13న అసెంబ్లీని ముట్టడిస్తామని, పోడియం వద్దకు వెళ్లి నిరసన తెలుపుతామని హెచ్చరించారు. 15న సీఎం ఇంటి ముందే బోగ్ బండార్ వేడుకలను నిర్వహించి నిరసన తెలుపుతామన్నారు. అనంతరం సంఘం నూతన జాతీయ, రాష్ట్ర కమిటీలను ప్రకటించారు. నంగారాభేరీ లంబాడ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడిగా పి.శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యక్షుడిగా ఎన్.బాలునాయక్, ప్రధాన కార్యదర్శులుగా కృష్ణా జాదవ్, దేశా నాయక్, రాష్ట్ర అధ్యక్షుడిగా దారావత్ గణేశ్ నాయక్, ఇన్‌చార్జిగా బానోత్ రంజిత్‌నాయక్, ప్రధాన కార్యదర్శులుగా జలందర్ నాయక్, బి.సుధీర్ చక్రవరి, ఉపాధ్యక్షులుగా నేనావత్ రాజు నాయక్, మహిళా అధ్యక్షురాలిగా అజ్మీరా సుశీలానాయక్, రాష్ట్ర ఇన్‌చార్జిగా దేవీబాయి తదితరులను ఎన్నుకున్నారు.